## రహమాన్ క్రేజ్ మాయం



బొంబాయి, రోజా సినిమాలతో భారతీయ చిత్ర సంగీత సామ్రాజ్యంలో ప్రకంపనాలు సృష్టించిన ఎఆర్ రెహమాన్ – తన చేతులారా తన క్రేజ్ పోగొట్టుకున్నాడు. ఒకప్పుడు ఆయన సంగీతం వుంటే చాలు – సినిమా సక్సెస్ అయి పోతుందని నమ్మేవారు. ఇప్పుడు ఆ మాటే విన్పడడం లేదు. దానితో హెచ్‌ఎంవి, టి– సిరిస్, మాగ్నా సౌండ్ వంటి కంపెలన్నీ రహమాన్ క్యాసెట్లు విడుదల చేయడం మానేశాయి. ఆదిత్యన్, సిర్పి వంటి కొత్త మ్యూజిక్ డైరక్టర్ల వెంట పడుతున్నాయి ఆ కంపెనీ లిప్పుడు! రహమాన్ – తన స్వంత క్యాసెట్ల అమ్మకాల పైనే మనసు పెట్టి, సినిమాలను నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ మార్పు అంటున్నారు. లవ్ బర్డ్స్, రోమియో క్యాసెట్ల ఫెయిల్యూర్ తర్వాత ఆయన్ను పరిశ్రమ మర్చిపోతూ వుంది.

## తాతయ్యగా ఎస్‌పి బాలు

గాయకునిగా బిజీగానే ఉన్నా, అడపా తడపా తీరిక చేసుకొని బాలసుబ్రహ్మణ్యం నటిస్తూనే ఉన్నారు. కాసింత కొత్తదనం ఉన్న క్యారెక్టర్స్‌ను బాలు ఎన్నికోవడం వల్ల నటునిగా కూడా బిజీ అయ్యారు. విలక్షణ దర్శకుడు రాంగోపాల్ వర్మ నిర్మాతగా, మరో దర్శకుడు వంశీ పర్యవేక్షణలో నిర్మిస్తున్న W/O వి. వరప్రసాద్ చిత్రంలో బాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. 'తాతయ్య' గెటప్‌లో బాలు అచ్చు గుద్దినట్లు సరిపోవడంతో పాటు ఆ పాత్రలో జీవిస్తున్నట్లు దర్శకుడు వంశీ కాంప్లిమెంట్ ఇచ్చారు. ఈ చిత్రంలో యువ కథానాయకులు చక్రవర్తి, వినీత్, అవని నటిస్తున్నారు.

## గవర్నర్

మొదటి పేజీ తరువాయి

సిద్ధాంత నిబద్ధ ప్రజా జీవితానికి తగినట్లు వుండేది. అందరు రాజకీయ వాదుల వలె తామూ – చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేని వ్యక్తినని రుజువు చేసుకోవడం – విచారకరం.

# రాజ్యలక్ష్మి రాజకీయ ఆరంగేట్రం!

పనితల్ నేర్వగ రాని విద్య గలదె – ముద్దార నేర్పించినన్ అని కవి పుంగవుడు అసామాన్యానికి అనలేదు; అనుభవించి పలవరించి వుంటాడు. 30 తేది ఉదయం నుంచి సాయంత్రం వరకు వెంకటగిరిలో జరిగిన వైద్య శిబిరం చూస్తే – ఈ కవి వాక్కే స్ఫురణకు వచ్చింది. శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి నిర్వహణలో జరిగింది శిబిరం. అది శిబిరం అనడం కంటే – పోలేరమ్మ జాతర అనడం సముచితం. జాతరకైనా అంతటి జనం వస్తారా అన్నది సందేహం. అప్పుడే పుట్టిన పసికందు నుంచి, కీళ్లు సడలిన ముసలమ్మల వరకు – గుంపులు గుంపులుగా, మందలు మందలుగా జనం వచ్చి పడిపోయారు. వెంకటగిరే కాదు – కాళహస్తి, నాయుడుపేట, రాపూరు, ఆత్మకూరు వంటి దూర ప్రాంతాల నుంచి వైద్యం జరుగుతుందన్న ఆశతో, మందు మాకులిస్తారన్న విశ్వాసంతో, మంచి జరుగు తుందన్న నమ్మకంతో ప్రజలు పోర్లి వచ్చారు.

వారిలో ఎంతటి పేదరికం? ఎంతటి తీవ్రమైన అనారోగ్యం? ప్రభుత్వం పెట్టే ఆరోగ్య నిధులెక్కడికి పోతున్నాయో, కట్టిన ఆస్పత్రులు ఏమి చేస్తున్నాయో, జీతాలు తీసుకొనే డాక్టర్లందరూ ఎటుపోయారో... ఒక చిన్న ప్రాంతం నుంచి అన్ని వేల మంది జనం రోగాలు, రొష్టులతో వైద్యం కోసం పడుతూ, లేస్తూ వచ్చారంటే – ఆ చూసేవారికి కడుపులో



దేవినట్లుండింది!

రెండు మూడు వేల మంది శిబిరానికి వస్తారను కున్నారు; కాని పొద్దున ఎనిమిది కొట్టేసరికే – విశ్వోదయ ప్రాంగణం క్రిక్కిరిసి పోయింది. గుండె, మూత్ర పిండాలు, నేత్రాలు, చెవి, ముక్కు, శ్వాస కోశాలు, చక్కెర వ్యాధి, చర్మ, స్త్రీల సమస్యలు, కుటుంబ నియంత్రణ, సర్జరీ, జనరల్ ఫిజీషియన్ – ఇట్లా విడివిడిగా కేంద్రాలు తెరిచినా; వంద మంది వరకు డాక్టర్లు వచ్చినా – ఎవరికీ వూపిరి తరగలేదు; పొద్దుటి నుంచి సాయంత్రం వరకు క్యూలు తరగలేదు. ఇంచు మించు రెండు వందల మంది వాలంటీర్లు నానాయాతన పడినా – అదుపు చేయడం కష్టమై పోయింది. ఆ పరిస్థితి చూసి, పుండ బట్టలేక, ఎర్రటి ఎండలో, జనాన్ని కంట్రోలు చేయడానికి కర్రచేత పట్టుకొని, గొంతార్చుక పోయేలా అరచి, తామూ ఒక వాలంటీరు వలె పనిచేశారు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి. ఆ రోజంతా, తాను మాజీ ముఖ్యమంత్రినని మర్చిపోయి – తిరిగారు.

మొత్తం మీద 17 వేల 500 మంది రోగులను పరీక్షించారు శిబిరంలో; దాదాపు పన్నెండు లక్షల రూపాయల విలువైన మందులు పంచి పెట్టారు; కొన్ని వందలమందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. జిల్లాలోనే కాదు – రాష్ట్ర చరిత్రలోనే అంతటి విస్తృతమైన, బహుళార్థకమైన వైద్య శిబిరం ఎప్పుడూ ఎక్కడా జరిగి వుండకపోవడం నిజం. వచ్చిన వారందరికీ – లేదనకుండా, చాలదన కుండా

# బ్రాందీతో బాధలు తీరవు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా వుంది కాబట్టే ప్రభుత్వం మద్యం అమ్మకాలు తిరిగి ప్రవేశ పెట్టిందన్న అభిప్రాయం ఒకటి వుంది. ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటో మనకు తెలియదు కాని – మద్య నిషేధం రద్దు వల్ల ప్రభుత్వ డబ్బు సమస్యలు తీరుతాయను కోవడం మాత్రం భ్రమ. ఇప్పుడు రాష్ట్ర ఖజానా వుండే దివాలా పరిస్థితులలో విస్కీ, బ్రాందీ అమ్మకాల వల్ల వచ్చే ఆదాయం ఒక మూలకు చాలదు. అంతగా సంక్షోభంలో కూరుక పోయి వున్నాం మనం. ఈ మార్చి అంతానికి రాష్ట్ర ఆర్థిక లోటు 2303 కోట్ల రూపాయలు. 1990లో 971 కోట్లుగా వుండిన ఆర్థిక లోటు ఏడేళ్లలో 2300 కోట్లయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం జనాకర్షణకు ప్రవేశ పెట్టిన పథకాల వల్లనే ఈ నష్టం జరిగిం దనడం నిజం. పరిస్థితి ఇదే ప్రకారం వుంటే వచ్చే ఏడాదికి లోటు 3 వేల కోట్లు దాటిపోయినా ఆశ్చర్యం లేదు. అప్పటికీ గత ఏడాదిన్నర కాలంలో చంద్రబాబు సర్కారు రెండున్నర వేల కోట్ల రూపాయల కొత్త పన్నులు విధించింది. లేకుంటే ఈపాటికి లోటు అదుపు తప్పిపోయి వుండేది.

సబ్సిడి బియ్యం పథకం, విద్యుత్ సరఫరాలో రాయితీలు వంటి జనాకర్షక పథకాలతో పాటు – రాష్ట్ర ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలూ ఖజానాను చెద పురుగుల వలె పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఎపి స్కూటర్స్, ఐడిపిఎల్, ఆల్విన్ వంటి కర్మాగారాలన్నీ దివాలా తీశాయి. వాటి మీద పెట్టిన కొన్ని వందల కోట్ల పెట్టుబడులు గోవింద కొట్టాయి. ప్రపంచ బ్యాంకు, ఇతర ఆర్థిక సంస్థల

తరువాయి 6 పేజీలో

PHONE: 29519

# KIDS CONVENT

**TEACHING & CARING BY KERALITES**

Beside Spinning Mills, Nellore - 4.

CLASSES: Image Class, L.K.G., U.K.G., I Standard to V Standard

ADMISSIONS: 2.5.1997 CLASSES: 1.6.1997

Strength of Each Class: 15 only Conveyance: Aaya, Rickshaw, Van

SAI

ESTABLISHED BY

## SREE PADMAJA DAY SCHOOL

S.S.C. FOUNDATION COURSE

(MATHEMATICS & ENGLISH)

ONLY 2 ½ Hrs A DAY

45 DAYS ONLY

Classes from 10.4.'97 to 31.5.'97 Time: 8.30 a.m. to 11.00 a.m.

Fees: For Day Scholars -- Rs.450/- For Residential -- Rs.1200/-

CONTACT

Branch : I
Sree Padmaja Day School
Opp. A.P. Godowns, Vedayapalem, Nellore - 4
PHONE: 28275

Branch : II
Sree Padmaja Day School
Beside Spinning Mills Gayathri Nagar, Nellore - 4
PHONE: 27668

శృంగారం కోసమెరుపుతో కుర్రకారును ఉషారెక్కించే...

# కోరుకున్న ప్రియుడు

చిత్రసమీక్ష
*
గిద్దలూరు గోపాలరావు

ముప్పలనేని శివ దర్శకత్వంలో నిర్మాణమైన 'కోరుకున్న ప్రియుడు' చిత్రంలో వడ్డే నవీన్ నూతన కథానాయకుడుగా పరిచయ మయ్యాడు. ఆయన ప్రముఖ తెలుగు చిత్ర నిర్మాత వడ్డే రమేష్ కుమారుడు. కథా నాయకుడు విజయ్ పాత్రను, కాలేజీ స్టూడెంటుగా, ప్రియుడుగా, ప్రేమ పెళ్ళి విషయాల్లో సమస్యలను ఎదుర్కొనే యువకుడుగా, కథా నాయికతో గంతులు వేసే శృంగార నాయకుడుగా, విలన్లను చితక బాదే వీరుడుగా, నవీన్ తన పాత్రను వివిధ కోణాల్లో, ఎంతో అనుభవమున్న నటుడిగా పోషించాడు. కంఠం బాగుంది. సంభాషణల ఉచ్చారణ మెరుగ్గా వుంది. మొదటి దఫాలోనే, మంచి భవిష్యత్తు ఉన్న నటుడని పించుకున్నాడు నవీన్.

కథానాయిక ప్రియ పాత్రలో ప్రేమ నటన కూడా ప్రేక్షకుల దృష్టికి ఆనింది. కాలేజీ అమ్మాయిగా చలాకీతనం, ప్రియురాలుగా ప్రేమారాధన, నృత్యాలలో శృంగారం చక్కగా కనుపరచింది. ఆ పాత్రను రక్తి కట్టించింది.

కథా నాయకుడు విజయ్ తండ్రిగా బాలయ్య నటించాడు. ఉండీ లేనట్టు అనిపించే పాత్ర ఇది. చాలీ చాలనట్టు నటించాడు బాలయ్య.

కథానాయిక ప్రియ తల్లి రాజేశ్వరి పాత్రకు వాణిశ్రీ నిండు దనం కూర్చింది, పబ్లిక్ ప్రాసిక్యూటరుగా కూతురు పట్ల మాతృత్వం, మమకారం చూపటంలో వాణిశ్రీ మంచి నేర్పు చూపింది. భార్గవ అనే విలన్ పాత్రలో శ్రీహరి, శేషాచలం అనే మరో విలన్ పాత్రలో కాస్ట్యూం కృష్ణ వారి మామూలు పంథాలో ఆ పాత్రలను పోషించారు. ఇవిగాక ఇంకా కొన్ని చిల్లర మల్లర పాత్రలను చిన్న చిన్న నటులు కొందరు పోషించారు.

ఈ పాత్రలను చేర్చి, డి. వెంకటరమణ కథ కూర్చాడు. విజయ్ (వడ్డే నవీన్), ప్రియ (ప్రేమ) ఒకే కాలేజీలో చదువు తుంటారు. ప్రియ విజయ్‌ను ప్రేమిస్తుంది. విజయ్ ఆమెను అంతగా పట్టించుకోడు. "నీ చేత" ఐ లవ్‌యూ అనిపిస్తాను" - అని ప్రియ విజయ మీద పందెం వేస్తుంది. "అది నీకు సాధ్యం కాదు" - అని విజయ్ ఆమె పందాన్ని త్రిప్పి కొట్టాడు. ప్రియ నానా తిప్పలు పడి విజయ్ ప్రేమను సాధిస్తుంది. ఎంతో అప్యాయంగా చూచుకునే తల్లి రాజేశ్వరి, ప్రియ విజయ్‌ను ప్రేమించటం సహించదు. విలన్‌గా ప్రవర్తించే భార్గవ కక్షతో విజయ్, ప్రియుల మధ్య చిచ్చు రేపుతాడు. విజయ్‌ను, శేషాచలం సహాయంతో ఒక హత్యానేరంలో ఇరికిస్తాడు. తప్పు తెలుసుకున్న శేషాచలం అసలు విషయాన్ని కోర్టులో చెప్తాడు. ప్రియ పెంచుకున్న పావురం - హత్య తాలూకు ఫోటోను ముక్కున కరచుకొని కోర్టులో వున్న జడ్జి ముందు వుంచుతుంది. అది చూచిన జడ్జి విజయ్‌ను నిరపరాధిగా నిర్ణయిస్తాడు. ప్రియ తాను కోరుకున్న ప్రియుడుగా విజయ్‌ను వివాహమాడు తుంది.

"ప్రియుడు" అంటేనే మనసుకు నచ్చిన వాడు, మెచ్చి కోరుకున్నవాడు అనే అర్థం స్ఫురిస్తుంది. అలాంటప్పుడు "ప్రియుడు"కు ముందు "కోరుకున్న" - అని చేర్చటం అర్థరహితంగా వుంది. సినిమా వాళ్ళు ఏ విషయాన్నీ అర్థవంతంగా వుంచాలని చూడటం లేదు. మేము ఏది చేస్తే అది ఘనకార్యం అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు.

దర్శకుడు కథను అక్కడక్కడా మంచి మలుపులు త్రిప్పాడు. కాని



తారకరాముడు చిత్రంలో సౌందర్య

పాత్రల స్వరూప స్వభావాలను సరిగా తీర్చిదిద్ద లేకపోయాడు. ముఖ్యంగా ప్రియ తల్లిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వున్న రాజేశ్వరి పాత్ర లోపభూయిష్టంగా తయారైంది. ఈ పాత్ర మొదట్లో న్యాయం, ధర్మం కోసం ప్రాకులాడు తుంది. కూతురు మీద ప్రేమానురాగాలు ఒలక బోస్తుంది. అలాంటి ఉదాత్తమైన పాత్ర కూతురు పెళ్లి విషయంలో మాత్రం ఛాందసంగా మారిపోతుంది. భార్గవ దుర్మార్గుడని తెలిసి కూడా తన కూతురు ప్రియను అతనికిచ్చి పెళ్లి చేసేందుకు పట్టు బట్టుతుంది. శేషాచలం మరో దుర్మార్గుడని తెలిసీ అతణ్ని నమ్మినబంటుగా స్వీకరించటంతో, ఆ పాత్ర విలువను దెబ్బ తీసింది.

చిత్రంలోని క్రైం సన్నివేశాలను, ప్రేమికుల శృంగార దృశ్యాలను, కాలేజీ వాతావరణంలో స్టూడెంట్ల అల్లరి చిల్లరి వేషాలను, ప్రేక్షకులను ఆనంద పరిచేందుకు చూపిన కొస మెరుపులను దర్శకుడు పట్టుగా, ఆకర్షణీయంగా రూపొందించాడు.

## బాలీవుడ్‌లో రమ్యకృష్ణ



రమ్యకృష్ణ బొంబాయికి తరలి వెళ్తుంది. పదేళ్ల క్రితం 'హయ్యా హో హయ్యా' అనే హిందీ సినిమాలో నటించిం దామె. కాని దాన్నెవ్వరూ పట్టించు కోలేదు. దానితో మలయాళ రంగానికి వెళ్లింది. తెలుగు, తమిళాలలో ప్రేక్షకులను గిలిగింతలు పెట్టింది. మధ్యలో ఖల్‌నాయక్ కోసం బొంబాయి విమాన మెక్కింది; కాని అదీ తగిన గుర్తింపు ఇవ్వలేదు. ఇప్పుడామె బనారసీ బాబు చిత్రంలో గోవింద ప్రక్కన బుక్ అయ్యింది. నానా పటేకర్‌తో 'బాజార్'; జాకీ ష్రాఫ్ సరసన 'షపత్' లలో ఛాన్సులు సంపాదించింది. అనిల్ కపూర్‌తోనూ ఒక అవకాశం లభించింది.

ఇన్ని సినిమాల్లో బుక్ అయిన తర్వాత ఇక దిగులేముంది? రమ్యకృష్ణ రమ్యరూపం తెలుగు తెరపై అరుదై పోతుందేమో - ఇంక మంచి.

## ఏడు వింతలు ఏవో తెలుసా?

ప్రపంచంలో ఏడు వింత లున్నాయని చెప్పు కొంటుంటాం. తాజ్‌మహల్ 8వ వింత అని అంటుంటారు. అయితే ఈ ఏడు వింతలలో ఒక్క ఈజిప్ట్ పిరమిడ్లు తప్ప తక్కినవన్నీ కాలగర్భంలో కలిసి పోయాయి. అవి మొదటి వింత క్రింద లెక్క. రెండవ వింత - బాబిలోన్ లోని వ్రేలాడే తోటలు, 2500 ఏళ్ల క్రితం బాబిలోన్ చక్రవర్తి తన పట్టపురాణి ప్రీత్యర్థం తన కోట చుట్టూ వ్రేలాడే తోటలు పెంచాడు. అవి ఎంత ఎత్తుగా వుండే వంటే - హిల్ స్టేషన్లలో వలె, గాలి చల్లబడేంత ఎత్తు; అందుకని ఆకాశమంత ఎత్తున నిచ్చెనలు తయారు చేసి, అతి కష్టటం మీద వేడినీళ్లు పోసేవారు ఆ చెట్లకు. క్రీ.శ. 514లో పర్షియన్లు బాబిలోన్‌పై దండెత్తి వీటిని నాశనం చేశారు. మూడవ వింత - మౌసోలస్ సమాధి. ఇది ఒక రాణికి ప్రేమ గుర్తే. దీని ఎత్తు 100 అడుగులు. అలెగ్జాండర్ దీన్ని ధ్వంసం చేశాడు. టర్కీలోని డయానా దేవాలయం నాలుగవ వింత. 19 మీటర్ల ఎత్తుగల స్తంభాలపైన దీన్ని కట్టారు. క్రీ.శ. 262లో దీన్ని తగల బెట్టారు. రోడ్ ఐలండ్స్‌లో నిర్మించిన 100 అడుగుల ఎత్తు కంచు విగ్రహం - ఐదవ వింత. ఇది ఒక భూకంపంలో ధ్వంసమైంది.


నారీ సింగార్ కాటన్ శారీ ఉత్సవ్

చందనవారి ప్రత్యేక ఆహ్వానం

గాంధీటెక్స్, కరిష్మా, రాజ్‌కమల్, కళాంజలి, పల్లవి, షికో కాటన్, కాటన్ ఫీల్డ్, ముంగా కోటా, కరిష్మా కోట మొదలగు ప్రఖ్యాత మిల్లుల కాటన్ శారీస్ సమ్మేళనము.

వేసవిలో మీ కొరకు అత్యంత తక్కువ ధరలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న అపూర్వ కాటన్ శారీ ఉత్సవ్‌కు విచ్చేయండి

చుడీదార్స్ మేళా - అమ్మాయిల గోల
ప్రఖ్యాత మిల్లుల చుడీదార్స్‌పై ప్రత్యేక ఆఫర్



హోల్‌సేల్ రేట్లకే రీటైల్ అమ్మకం చేసే ఏకైక సంస్థ

వస్త్రప్రేమికుల స్వర్గం
చందన ®
శారీ మందిర్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం
సినాకిన్ సూపర్ మార్కెట్ - జి.టి. రోడ్
నెల్లూరు

